ABN ఆంధ్రజ్యోతి



జ్ఞాపిక అందజేస్తున్న తీగల కృష్ణారెడ్డి

# టీకేఆర్‌లో షిఙ్నే కల్చరల్ ఫెస్ట్

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి) : తీగల కృష్ణారెడ్డి(టీకేఆర్) ఎడ్యుకేషనల్ సొసైటీ వార్షికోత్సవాలు ఆదివారం రాత్రి నిర్వహించిన షిఙ్నే కల్చరల్ ఫెస్ట్‌తో ముగిశాయి. బాలీవుడ్ గాయని జొనితా గాంధీతో పాటుగా టాలీవుడ్ గాయకుడు రోల్ రైడాల ప్రత్యేక ప్రదర్శనలతో విద్యార్థులు ఆనందోత్సాహాలలో తేలియాడారు. తీగల కృష్ణారెడ్డితో పాటుగా ఇనిస్టిట్యూట్స్ నిర్వాహక బృందం మొత్తం ఈ వేడుకలలో పాలుపంచుకున్నారు.

08/04/2025 | Hyd_Dilsukhnagar_LB | Page : 7
Source : https://epaper.andhrajyothy.com

సాక్షి

# సోషల్‌మీడియాకు దూరంగా ఉండాలి

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**మీర్‌పేట:** విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, ఆర్‌అండ్‌బీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మీర్‌పేటలోని టీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాల 23వ వార్షికోత్సవానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతోమంది పట్టభద్రులు ఈ కళాశాలలో చదివి ఉన్నత స్థాయికి చేరుకున్నారని గుర్తుచేశారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదవాలని ఆయన సూచించారు. చదువుతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని కళాశాల చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. అనంతరం



మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. వేడుకలో కళాశాల కార్యదర్శి హరినాథ్‌రెడ్డి, కోశాధికారి అమర్‌నాథ్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

www.andhrajyothy.com | ఆంధ్రజ్యోతి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

# విద్యార్థులు మొబైల్ వాడకం తగ్గించండి

● మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**సరూర్‌నగర్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి):** ఏ స్థాయిలోని విద్యార్థులైనా సరే సోషల్ మీడియాకు వీలైనంత ఎక్కువ దూరంగా ఉండాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సూచించారు. మొబైల్ వాడకాన్ని తగ్గించాలని, చదువుపై ఎక్కువ దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. అప్పుడే విద్యార్థులు తాము నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోగలుగుతారని ఆయన పేర్కొన్నారు. మీర్‌పేట్‌లోని టీకేఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో శుక్రవారం రాత్రి కళాశాల 23వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. మంత్రి కోమటిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యా సంస్థల చైర్మన్ తీగల కృష్ణారెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులకు సమయపాలన ఎంతో ముఖ్యమని.. సోషల్ మీడియా, మొబైల్ ప్రపంచంలో మునిగిపోయి విద్యాభ్యాసాన్ని నిర్లక్ష్యం చేయొద్దని హితవు పలికారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ఉత్తమ విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమెంటోలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో విద్యా సంస్థల కార్యదర్శి తీగల హరినాథ్‌రెడ్డి, కోశాధికారి తీగల అమర్‌నాథ్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఇంజినీరింగ్ కళాశాల వార్షికోత్సవం



**మీర్‌పేట టీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాల సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తీగల కృష్ణారెడ్డి**

మీర్‌పేట న్యూస్‌టుడే: మీర్‌పేట కార్పొరేషన్ లోని టీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాల వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. టీకేఆర్ విద్యా సంస్థల ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. చదువులో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మంత్రి ప్రశంసాపత్రాలు అందజేశారు.

# విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి



బ్రోచర్లు ప్రారంభిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

బడంగ్‌పేట్, ఏప్రిల్ 5: మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తీగల కృష్ణారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో 23వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర సినిమాటోగ్రఫీ, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కళాశాల చైర్మన్ తీగల కృష్ణారెడ్డి,సెక్రటరీ హరినాథ్ రెడ్డి, ట్రెజరర్ అమర్నాథ్‌రెడ్డి , ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా వేల మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత తీగల కృష్ణారెడ్డి దని తెలిపారు. ఎంతోమంది పట్టభద్రులు ఈ కళాశాలలో చదివి ఉన్నత స్థాయికి చేరుకున్నారని అన్నారు.

# సోషల్‌మీడియాకు దూరంగా ఉండాలి

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

మీర్‌పేట: విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, ఆర్‌అండ్‌బీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మీర్‌పేటలోని టీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాల 23వ వార్షికోత్సవానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతోమంది పట్టభద్రులు ఈ కళాశాలలో చదివి ఉన్నత స్థాయికి చేరుకున్నారని గుర్తుచేశారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదవాలని ఆయన సూచించారు. చదువుతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని కళాశాల చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. అనంతరం



మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. వేడుకలో కళాశాల కార్యదర్శి హరినాథ్‌రెడ్డి, కోశాధికారి అమర్‌నాథ్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ



మాట్లాడుతున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి



వార్షికోత్సవం పోస్టర్ విడుదల చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

# ఘనంగా టీకేఆర్ కాలేజీ 23వ వార్షికోత్సవ వేడుకలు

## విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకోవాలి : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

మహేశ్వరం అర్బన్, ఏప్రిల్ 5 (ఆంధ్రప్రభ): విద్యార్థులు కష్టపడి, బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 23వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈసందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. కృష్ణారెడ్డి ఎన్నో సంవత్సరాలుగా వేల మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత తీగల కృష్ణారెడ్డికి దక్కుతుందని తెలిపారు. నల్లగొండ జిల్లా నుంచి కూడా ఎంతోమంది విద్యార్థులు ఈ కళాశాలలో చదువుతున్నారని తెలియజేశారు. ఎంతోమంది పట్టభద్రులు ఈ కళాశాలలో చదివి ఉన్నతస్థాయికి చేరుకున్నారని చెప్పుకొచ్చారు. విద్యార్థులు సోషల్ మీడియాకి దూరంగా ఉండాలని సోషల్ మీడియాకి పరిమితం కావద్దని, సమయాన్ని వృధా చేసుకోకుండా బాగా చదివి భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. అనంతరం కళాశాల చైర్మన్ తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులకు చదివే కాకుండా ఆటలపోటీలలో రాణించాలని ఆటలు ఆడడం వలన శరీరం ఎంతో దృఢంగా మారుతుందన్నారు. ఈ కళాశాల ఎన్నో సంవత్సరాల నుంచి నడుస్తున్న టీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు ఓ ప్రత్యేకత ఉందని తెలియజేశారు. కళాశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థాయిలకు చేరుకున్నారని తెలిపారు. ఈ కళాశాల నడిపించడంలో కాలేజీ యజమాన్యం కృషి ఉందని తెలియజేస్తూ 23వ వార్షికోత్సవ వేడుకలలో అందరితో కలిసి పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తీగల చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ హరినాథ్ రెడ్డి, ట్రెజరర్ అమర్నాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థినిలు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.